

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుదాబి నేషనల్ థియేటర్‌లో జరిగిన వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ వామ్ గ్లోబల్ కన్వెన్షన్ 2024 వేడుకలో ముఖ్యఅతిథిగా యువ పారిశ్రామికవేత్త శిద్దా వీర వెంకట సుధీర్‌కుమార్ పాల్గొన్నారు. ఈ వేడుకలలో మాజీ రాజ్యసభ సభ్యులు, వామ్ గ్లోబల్ చైర్మన్ టి.జి.వెంకటేష్, వామ్ గ్లోబల్ ప్రెసిడెంట్ తంగుటూరి రామకృష్ణ, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక

18వ వసంతంలోకి..

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

సోమవారం 16 సెప్టెంబరు 2024

పేజీలు 8


# నిమజ్జనాల సందడి



## కొత్తపట్నం తీరానికి తరలివెళ్లిన గణపతి ప్రతిమలు

## 147 మంది పోలీసులతో భారీ బందోబస్తు

## ఎస్పీ, ఏఎస్పీ, డిఎస్పీల నిరంతర పర్యవేక్షణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం బీచ్ గణేష్ భక్తులతో కళకళలాడింది. ఆదివారం తొమ్మిదో రోజు కావడంతో గణేష్ భక్తులు నిమజ్జనంలో విరివిగా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 200లకు పైగా విగ్రహాలు వచ్చినట్లు పోలీసుల సమాచారం. వినాయకచవితి అనంతరం మూడవ, ఐదవ, ఏడవ 9వ రోజులలో విరివిగా గణేష్ విగ్రహాలు నిమజ్జనంలో పాల్గొన్నాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలు చుట్టుపక్కల నుండి గణేష్ విగ్రహాలను డిజె సౌండ్ లతో కొత్తపట్నం బీచ్ వరకు భక్తులు తీసుకొని రావడం, విగ్రహాలను సముద్రంలో కలపడం జరిగాయి. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అపశ్రుతి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జిల్లా ఎస్పీ దామోదర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు లు గట్టిగా పరిరక్షించి బీచ్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. రెండవ పట్టణ సీఐ శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్ బీచ్ వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు మైక్ అనౌన్స్మెంట్ చేయిస్తూ ట్రాఫిక్ తలెత్తకుండా ఒకవైపు నిమజ్జనానికి విగ్రహాలు రావడం, రెండోవైపు ఖాళీ వాహనాలు వెళ్లే విధంగా రూట్ మ్యాప్ తయారు చేశారు. మెరైన్ సిబ్బంది సహాయంతో తీరం వెంట రోప్ ఏర్పాటు చేసి ఆ రోప్ దాటనీయ కుండా భక్తులను కట్టడి చేశారు. సుమారు 147 మంది పోలీస్ బందోబస్తు లతో పహారా నిర్వహించి ఎలాంటి పొరపాట్లు తలెత్తనీయ కుండా చేయడం జరిగింది. అదేవిధంగా ఒంగోలు సూరారెడ్డి పాలెం, ఈతముక్కల, మడనూరు మీదుగా సుమారు 100 విగ్రహాలు వచ్చినట్లు సమాచారం .అక్కడ కూడా ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు గట్టిగా నిర్వహించారు. చివరి రోజు జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి గణేష్ నిమజ్జనంలో గణేష్ విగ్రహం ను పోలీసులు తీసుకుని వచ్చి నిమజ్జనం లో పాల్గొన్నారు.. ఇటీవల మెరైన్ డీఎస్పీ సందర్శించి వారి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ముందు జాగ్రత్తగా లైఫ్ జాకెట్లు సహాయంతో బీచ్ వెంట సిబ్బంది గస్తీ తిరిగారు.







జిల్లా అధ్యక్ష, ఇన్‌చార్జ్‌లను మార్చాలి

కష్టపడి పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం లేదు

ప్రకాశంలో కొత్త నాయకత్వం రావాలి, పార్టీ బలోపేతం కావాలి

త్వరలో అధినేత పవన్‌కల్యాణ్‌ను కలుస్తాం

మీడియాతో జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ వంశీదీప్, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు

'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానంపై జడ బాల నాగేంద్రయాదవ్‌కు ప్రశంసలు

# ప్రకాశం జనసేనలో ప్రక్షాళన జరగాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో జనసేన ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైన ఉందని, జిల్లా అధ్యక్ష, ఇన్‌చార్జ్‌లను మార్చాలని, కొత్త నాయకత్వంతోనే జిల్లాలో పార్టీ బలోపేతం అవుతోందని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలు అన్నారు. జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఒంగోలులో చేపట్టిన డొక్కా సీతమ్మ అన్నదానం 60వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీదీప్, గిద్దలూరు ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మార్కాపురం ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొటుకు రమేష్ బాబు, సంతనూతలపాడు ఇన్‌చార్జ్ కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు)లు హాజరైయ్యారు. ముందుగా వారికి జడ బాలనాగేంద్రం ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇన్‌చార్జ్‌లు మాట్లాడారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీని అధిష్టానం బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం అయ్యేందుకు



అధిష్టానం దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లను మార్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2024 ఎన్నికలలో దర్శి, గిద్దలూరు నియోజకవర్గాలలో జనసేన పోటీ చేయవలసి ఉన్న అధిష్టానానికి వెళ్లిన తప్పుడు నివేదిక వల్ల అది సాధ్యపడలేదని అన్నారు. జిల్లాలో జనసేన కార్యకర్తలకు నాయకులకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని బెల్లంకొండ సాయిబాబు విమర్శలు గుప్పించారు.. అయినా కానీ ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లలేదని ఎందుకంటే కేవలం అధికారంలోకి వచ్చి 4 నెలలే అయిందని రాబోయే రోజుల్లో అన్ని సర్దుకుంటాయని ఓపికతో ఉన్నామన్నారు. జనసేన పార్టీ సహాయ సకారులతో విజయం సాధించిన ఎమ్మెల్యేలు జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంకొండ సాయిబాబు అన్నారు. అతి త్వరలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలిసి జిల్లా పరిస్థితిని వివరిస్తామన్నారు. జిల్లాలో సమర్థ వంతమైన నాయకుడిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టడమే కాకుండా గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. గత కొన్నేళ్లుగా చిరంజీవి పవన్ కళ్యాణ్‌తో కలిసి నడుస్తున్నామని అన్నారు. జిల్లా ఇన్ ఛార్జ్‌తో తమకు ఎటువంటి విభేదాలు లేవన్నారు.

### 60వ రోజు 'డొక్కా సీతమ్మ' అన్నదానంలో ముఖ్యనేతలు

జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్

మిగతా 3లో

## వినాయకుని పూజలో ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా బాపట్ల పట్టణం 17 వ వార్డు వేంకటేశ్వర స్వామి వారి గుడి వద్ద శ్రీ వరసిద్ధి వినాయక కమిటి ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి కమిటీ వారి ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాయకులు,కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు పిపి



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ ఆలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం తరపున వేద స్వస్తితో స్వాగతం పలికి పూజ నిర్వహింపచేసి వేద ఆశీర్వచనం తో పాటు శాలువా అమ్మవారి జ్ఞాపికతో సత్కరించారు. వీరితోపాటు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణ ప్రణీత్ విచ్చేశారు.అమ్మవారి ఆలయ విశేషాలు తెలుసుకొని మరల మరొకమారు అమావాస్య హెూమ కార్యక్రమానికి రాగలమని చెప్పారని ఆలయ కార్యనిర్వహణా అధికారి జి.నరసింహమూర్తి తెలిపారు.

## డాక్టర్ వైయస్సార్ 12వ స్మారక రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి సహాయ, సహకారములతో దీపావళి పండుగ సందర్భంగా స్వర్గీయ డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 12వ స్మారక రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు - 2024 పిట్టల వాని పాలెం మండల కేంద్రంలో గాదె యువసేన, వైయస్ఆర్ అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు తెలిపారు. గాదె యువసేన సభ్యులు.

## 225 మందికి శుక్లాల పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ ,జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో శంకర్ నేత్రాలయ వైద్యులు బాపిన్, మరియా, అరుణ్ చంద్ర లు పాల్గొని మొత్తం 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 145 మందికి శుక్లాల ఆపరేషన్ చేయాలని గుర్తించారు.వీరిని విడతల వారిగా పెదకాకాని శంకర్ వైద్యసాలకు తీసుకెళ్లిసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెనుమెత్స కృష్ణంరాజు ,కృష్ణారెడ్డి, అచ్యుత వెంకటేశ్వర్లు ,బాలవికాస్ ఉపాధ్యాయరాలు శ్రీదేవి,బొమ్మనబోయిన సాంబయ్య పాల్గొన్నరు.

# వరద బాధితులకు సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం చెరువు జమ్ముల పాలెం వాస్తవ్యులు కోడూరి సింగయ్య - శివకుమారి వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకువచ్చి,అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కష్టాల నుండి వరద బాధితులను గట్టెక్కించే వరకు మన ప్రభుత్వం విశ్రమించబోదు. తోచిన సాయంతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా. వీరితో పాటు సాయానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేం ద్ర వర్మ రాజు తెలుయజేశారు.ఇంకా విరాళాలు ఇవ్వ దలచిన దాతలు సి.ఎం రిలీఫ్ ఫండ్ పేరిట చెక్కు రూపంలో ఇవ్వవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ముఖ్యఅతిథిగా కళాశాల పూర్వ విద్యార్థిని, గర్ల్స్ క్యాడిట్ ఇన్స్ట్రక్టర్ వాక గాయత్రి మాట్లాడుతూ ఆదివారం విద్యార్థినులకు తమ విలువైన సూచనలను తెలియజేస్తూ విద్యార్థినిలు విద్యార్థి దశ నుండే కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని తమ యొక్క ఆలోచనలను మెరుగుపరచుకుంటూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తి తో ముందుకు నడవాలని తెలియజేశారు. కళాశాల అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజుల లో విద్యార్థినిలు, విద్యార్థులు కన్నా ముందుకు దూ సుకు వెళుతున్నారని తమ యొక్క ఎదుగుదల ముందు తరాలకు ఆదర్శం కావాలని తెలియజేశారు. సెక్రటరీ మా నం నాగేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక పరమైన ఆలో చనలతో అభివృద్ధిని కనపరుస్తూ తమకు కావలసిన వన రులను నియోగించుకొని ప్రగతి పథంలో పయనిం చాలని విద్యార్థినిలు కోరారు. వైస్ ప్రెసిడెంట్: డి. రామ్మో హన్ రావు, జి. దిలీప్ కుమార్, జాయింట్ సెక్రటరీ కె. హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ టి. రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీని వాస రావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూలింగ్ క్యాన్‌లు అందించిన రోటరీ క్లబ్




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల రోటరీ క్లబ్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరై ప్రసంగించి బాపట్లలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను పరిశీలించి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బాపట్లలో ఉన్నటువంటి పలు ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్లు ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1957 నుంచి అనేక ఉత్తమ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఈ మధ్యన వచ్చిన వరదలలో నిరాశలైన 5000 ల మంది బాధితులకు నిత్యావసర సరుకులు కిట్లు అందించడం జరిగిందని ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ బాపట్ల వారు తమ సహాయ సహకారాలు అందించారని వచ్చే రెండు సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా బాపట్లలో రోటరీ డయాగ్నస్టిక్ టెస్టింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుందని బాపట్ల ప్రజలు ఈ సెంటర్ నందు అతి తక్కువ ఫీజులతో పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన అన్నారు రోటరీ అంటే సేవా, స్నేహం. బాపట్ల రోటరీ కి సంబంధించిన భవనం అధునాతనముగా తయారు చేయడం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే సభ్యులందరూ ఈ భవనం కోసం సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గవర్నర్ శరత్ చౌదరిని, అసిస్టెంట్ గవర్నర్ వంశీ కృష్ణను బాపట్ల రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి



కొండేపి, మేజర్‌న్యూస్: అడవి పందుల వేట కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మూగచింతల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కృష్ణ బాలాజీ తెలియ జేసిన వివరాల ప్రకారం మూగచింతల గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు శనివారం రోజు రాత్రి సమయంలో అడవి పందులు వేటాడటానికి గ్రామ సమీపంలో ఉన్నటువంటి ముసి వాగులో విద్యుత్ తీగను ఏర్పాటు చేశారు అదేగ్రామానికి చెందిన మన్నెం వెంకటేశ్వర్లు 40సంవత్సరాలు అటువైపుగా వెళ్లడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి అక్కడి కక్కడే మృతిచెందినట్లు తెలియజేశారు. వేట కోసం విద్యుత్ తీగను పెట్టినటువంటి వ్యక్తులు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో అటువైపుగా వెళ్ళగా వెంకటేశ్వర్లు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందినట్లు తెలుసుకున్న వీరు భయంతో పక్కనే ఉన్నటువంటి బావిలో పడవేసినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సెప్టెంబర్ 16న సోమవారం మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాల నుండి ఫిర్యాదులు ఇవ్వడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాదలచిన ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా సూచించారు.

## 212 కుటుంబాలకు దుస్తులు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణానది వరదల సందర్భంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం పెసర్లలంక దళితవాడలోని ప్రజలకు ఒంగోలు సి ఎస్ ఆర్ శర్మ కాలేజీకి చెందిన1987-90 సైన్స్ విద్యార్థులు,సుమారు 212 కుటుంబాలకు చెందిన వరద బాధితులకు చేయూతను అందించారు.బాధితులకు సహాయంగా రెండు దుప్పట్లు,ఒక టవల్ మరియు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేసారు.ఈ కార్యక్ర మం నకు కృషకుమార్ ఏ ఎస్ ఓ డీఈవో ఆఫీస్ ఒంగోలు మరియు వారి మిత్ర బృందం పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంను పెసర్లలంక హైస్కూల్ నందు ఇంగ్లీష్ టీచర్‌గా పని చేయుచున్న వి వెంకటేశ్వరరావు ఆర్గనైజషన్ చేసారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెసర్లంక గ్రామ సర్పంచ్ వేములపల్లి వెంకటేశ్వరరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చోడి పాలెం భవనం వారి పాలెం గ్రామం మండలానికి చెందిన 8 సంవత్సరాల మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన డొక్కా రమేష్ అనే వ్యక్తి అత్యాచారం చేసినట్లు ఫిర్యాదు రావడంతో చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ స్వామి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# వరద బాధితులకు పోలీస్ అధికారుల సాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది వరద బాధితులకు చేయూతనందించేందుకు మేము ముందున్నామని ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ముఖ్య సలహాదారు అద్దేపల్లి గణపతి ఆధ్వర్యంలో 150 మంది బాధితులకు 12 రకాల వస్తువులను పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని చింతమోటు గుంటూరు గూడెంలో దుప్పటి,చీర, టవలు,రైస్ తోపాటు 11 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అద్దేపల్లి గణపతి మాట్లాడుతూ పోలీసులు కృష్ణానది వరద ముంపు గ్రామాలలో రేయిమ్ బవళ్లు డ్యూటీ చేస్తూనే,తమ వంతు సహాయంగా వరద బాధితులను ఆదుకోవాలని గొప్ప మనసుతో ఈ కార్యక్ర మం చేపట్టడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఎప్పుడు కూడా ఇలాంటి సహాయాలు చేస్తూనే ఉంటామని, సహాయం చేసే విషయంలో అందరికంటే ముందు ఉంటామని,మాకు ఆపద ఉందని తెలిసిన వారికి ఎప్పు డు వెన్నంటి ఉంటామని యివేకాకుండా ఇంకా ము న్ముందు అనేక సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటామని అదేపల్లి గణపతి అన్నారు.ఈ కార్యక్రమంలో 6వ బెటాలియన్ ఆర్ఎస్ఐ భుజంగ రావు, బాబు జగన్నా థరావు, మన్మధరావు సోమరాజు పాపా రావు,ఏ ఆర్ ఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్ సోమరాజు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి తరలిన గణనాథుడు



దొనకొండ, మేజర్‌న్యూస్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకొన్నారు గ్రామ గ్రామాన అధిక సంఖ్యలో గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో టిడిపి శ్రేణులు వాల్మీకి మిత్రులు ఏర్పాటు చేసిన విగ్రహాలను తెలుగు తమ్ముళ్లు ఆదివారం నిమజ్జనానికి తరలించారు. పూజలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని పెట్టి కొబ్బరికాయలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. నిమజ్జనం సందర్భంగా శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనానికి తరలించే సమయంలో బాణాసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ కోలాహలంగా ఊరేగింపుగా వెళ్లారు. వినాయకుని లడ్డూని గ్రామానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు 36వేలకి దక్కించుకున్నారు. మరొక విగ్రహం వద్ద గ్రామానికి చెందిన గుండవరం చంద్రశేఖర్ 8వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌బాబు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ముస్లిం మైనారిటీ సోదరి సోదరీమణులకు ప్రవక్త పుట్టుక, కరుణా దయా న్యాయం అనేక మైన పవిత్ర ప్రవచనాలతో కూడిన ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా మాజీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన కోరారు.

## వరద బాధితులకు పోతిరెడ్డి సాయం



పామూరు, మేజర్‌న్యూస్: వరదలలో అతలాకుతలం అయిన విజయవాడ ప్రాంత వాసులను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ యువ నాయకులు ప్రముఖ రియల్టర్ పోతిరెడ్డి తిరుపతిరెడ్డి రూ.10వేలు అందజేశారు.

వరద బాధితుల సహాయార్థం కిష్ణంపల్లిలో వరద బాధితులకు సహాయార్థం సహాయనిధి వసూలు చేస్తున్న సమయంలో ఆదివారం పోతిరెడ్డి తిరుపతిరెడ్డి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి తిరుపతిరెడ్డిని అభినందించారు.

## వెంకయ్య ఆశ్రమంలో నిసాంత్ కుమార్ అన్నదానం




మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్‌కాలనీ వెంకయ్య ఆశ్రమంలో చెన్నుపల్లి వాస్తవ్యులు మార్టూరు నివాసులు యాగంటి నిశాంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి యాగంటి ఆదిబాబు తల్లి రమాదేవి, భార్య తేజశ్విని, కుమారుడు యగంటి వియాన్, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రమణ, భాగ్యలక్ష్మి, మాధురి, పార్వతి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : ఎస్ఐ



పంగులూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జే పంగులూరు ఎస్సై బి. వినోద్ బాబు అన్నారు. ఆదివారం మండలంలోని రేణింగవరం పోలీస్ స్టేషన్లో విలేకరులతో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా జాతీయ రహదారిపై గతంలో యాక్సిడెంట్లు జరిగిన ప్రదేశాలను గుర్తించి హెచ్చరికలు జారీ చేస్తామన్నారు. అతివేగం ప్రమాదకరమని వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా సుఖమయ ప్రయాణం చేయవచ్చునన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమై అట్టి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై వినోద్ బాబు తెలిపారు.

## ముప్పలపాడులో పోలేరమ్మకు పూజలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పోలేరమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి కొటికల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పొంగళ్ళు బోనాలతో ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటా రామిరెడ్డికి బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డిలు నివాళి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు మాజీ ఎంపీపీ కోటా రామిరెడ్డి శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తాళ్ళూరు చేరుకుని మండల నాయకులు పోశం మధుసూదన్ రెడ్డితో కలిసి కోటా రామిరెడ్డి కుటుంబీకులను కలిసి మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## వరద బాధితులకు రూ.10వేలు సాయం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన పోతిరెడ్డి తిరుపతిరెడ్డి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.10వేలు విరాళం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పోతిరెడ్డి తిరుపతిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి చీకటి వెంకట సుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, కూడలి దశరథ, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 17 నుండి పిజీ సెట్ కౌన్సిలింగ్

### మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.కళ్యాణి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీ పీజీ సెట్-2024 రెండో తుది దశ వెబ్ ఆధారిత నమోదు, కౌన్సెలింగ్ 17.09.2024 నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా, అర్హత కలిగిన విద్యార్థులు దామాచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో (అటానమస్), ఒంగోలులోని ఎం.ఎస్సి. కంప్యూటర్ సైన్స్ కోర్సులో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.కళ్యాణి తెలియజేశారు.

ప్రవేశాలకు ముఖ్యమైన తేదీలు నమోదు చివరి తేది:
17.09.2024 నుండి 19.09.2024,
వెబ్ ఆప్షన్స్: 23.09.2024 నుండి 25.09.2024,
వెబ్ ఆప్షన్స్ మార్పులు: 26.09.2024,
సీట్ల కేటాయింపు: 28.09.2024,
కళాశాలలో రిపోర్టింగ్: 30.09.2024 లోపు,

స్కాలర్‌షిప్ పొందే విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అందించే ఉచిత హాస్టల్ సౌకర్యం కళాశాల ప్రాంగణంలోనే అందుబాటులో ఉంటాయి. మా కళాశాల స్వయంప్రతిపత్తి (అటానమస్) కలిగి ఉండటం వల్ల, విద్యార్థులు మెరుగైన విద్యను మరియు 100 శాతం నైపుణ్య అభివృద్ధి శిక్షణను పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాము. ఈ విద్యా సంవత్సరంలో, మల్టీనేషనల్ కంపెనీలతో ఎంవోయు కుదుర్చుకోవడం ద్వారా, మా విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ప్రవేశాలకు సాయపడేందుకు, మా కళాశాలలో ప్రత్యేక హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మెరుగైన విద్య కోసం మా కళాశాలలో చేరాలని కోరుతున్నామన్నారు.

## ప్రకాశం జనసేనలో ప్రక్షాళన జరగాలి

**మొదటి పేజీ తరువాయి** జడ బాలనాగేంద్రం ఒంగోలులో చేపట్టిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం ఆదివారంతో 60వ రోజుకు చేరుకుంది. ముఖ్య అతిథులుగా జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీదీప్, గిద్దలూరు ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మార్కాపురం ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొటుకు రమేష్ బాబు, సంతనూతలపాడు ఇన్‌చార్జ్ కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు)లు హాజరైయ్యారు. ముందుగా వారికి జడ బాలనాగేంద్రం ఘన స్వాగతం పలికారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఆలోచనలు, సూచనలతో ఒంగోలులో జడ బాలనాగేంద్రం నిర్విరామంగా డొక్క సీతమ్మ పేరుతో నిత్య అన్నదానం చేస్తుండటం అభినందనీయం అన్నారు. రోజుకు ఎంతో మంది పేదలకు, నిరుద్యోగులకు ఆకలి తీరుస్తున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఈ అన్నదానం కొనసాగించాలని కోరారు. మా సహాయ సహకారాలు వెల్లవేళల ఉంటాయని భరోసాను ఇచ్చారు. తప్పని సరిగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సూచనలతో ప్రకాశంలో పార్టీ ముఖ్య నేతల ప్రోత్సహం, దాతల సహకారంలో డొక్క సీతమ్మ అన్నదానాన్ని నిర్విరామంగా కొనసాగిస్తానని జడ బాలనాగేంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళం

### - పందిటి హరీష్‌ను సన్మానించిన పాఠశాల కమిటీ



పామూరు, మేజర్‌న్యూస్: తాను చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు అండగా టిడిపి యువ నాయకులు పందిటి హరీష్ నిలిచారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల వసతి రూపకల్పన కోసం రూ.50వేలు అందజేసి దాతృత్వాన్ని చాటారు. నగదును పాఠశాల అభివృద్ధి కమిటీకి అందజేయడంతో వారు పందిటి హరీష్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి వరదా ఓబులేసు, సభ్యులు సేగు క్రిష్ణయ్య, సోమిశెట్టి లక్ష్మి నారాయణ, దొరబాబు, సోమిశెట్టి శ్రీనువాసులు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్ల వారిపాలెంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ బాపట్ల తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొండలు, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు హైమావతి, బూత్ ఇంచార్జ్ మార్పు ప్రతాప్, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి కూచిపూడి ఝాన్సీ, లుదియా, నజ్మా, జయ, కమిటీ అధ్యక్షులు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవగా భావించిన దాతలకు ధన్యవాదాలు

-జనసేన జిల్లా కార్యదర్శి అనూరాధ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక లంక గ్రా మాలలో, మానవ సేవే మాధవ సేవగా భావించి వరద లలో నష్టపోయిన బాధితులను ఆదు కున్న ప్రతి ఒక్కరికి ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో విలేకరులతో ఆమె మాట్లాడు తూ వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు భ ట్టిప్రో లు మండలాలలోని 20 లంక గ్రామాల ప్రజలు వాణిజ్య పంటలు కోల్పోయి,పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె తెలిపారు.వరద బాధితులకు చేయూతను అందిం చిన వారిలో మన జిల్లా వాసులే కాక, కడప,కర్నూలు నంద్యాల, ప్రొద్దుటూరు,కర్ణాటక రాష్ట్రం లోని వారు ముందుకు వచ్చారన్నారు. అదేవిధంగా మన జిల్లాలోని ఉపాధ్యాయులు,పోలీస్ అధికారులు కూడా ముందుకు వచ్చారని వారందరికీ పేరుపేరునా ధన్య వాదాలు తెలు పుతున్నానని అనూరాధ పేర్కొన్నారు.

## వరద బాధితులకు సాయం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముచ్చు సుబ్బారావు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 20 వేల రూపాయలను సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఒంగోలులోని మంగమూరు రోడ్డు నందు ఆయన నివాసంలో ఆదివారం రోజు కలిసి రూ.20వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుబ్బారావును శాసనసభ్యులు అభినందించారు.

## 'సూర్య' కథనానికి స్పందన

- బాలికల వసతిగృహం ప్రారంభంపై డిఇఓ వివరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం నేటి దినపత్రిక సూర్యలో మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన సాంఘిక సంక్షేమ బాలికలవసతి గృహం పై నిరుపయోగంగా బాలికల వసతిగృహం అనే కథనానికి సంబంధించి జిల్లావిద్యాశాఖ అధికారిణి సుభద్ర వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా వసతిగృహం ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉన్నస్థితిపై వెంటనే సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయుడును పంపించి ప్రాథమిక నివేదిక అందజేయమని తెలిపినట్లు ప్రారంభించడానికి తగిన సలహాలు సూచనలు చేయమని జిల్లా విద్యాశాఖ తరపున ఆదేశాలు జారీ చేసినట్లు ప్రాథమిక నివేదిక అందిన వెంటనే ఉన్నతాధికారులకు సమర్పించగలమని డిఇఓ సుభద్ర వివరణ ఇచ్చారు.

# బీఆర్ అంబేద్కర్,జగజ్జీవన్ రామ్‌ల స్ఫూర్తితో పయనించాలి

## ఎమ్మెల్యే ఆనందబాబు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగజీవన్ రామ్ ల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు నియోజకవర్గం అమర్తలూరు మండలం అమృతలూరు గ్రామం లో బాబు జగజ్జివన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం లో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ లు పాల్గొని విగ్రహావిష్కరణ గావించారు. అనంతరం జరిగిన సభలోఆనంద బాబు మాట్లాడుతూ వర్ధంతి,జయంతుల సందర్భంగా నెలకొల్పిన విగ్రహాలకు పూల మాలలు వేసి మర్చిపోకుండ వారి దగ్గర నుంచి స్ఫూర్తి నేర్చుకోవాలన్నారు.ఇప్పుడు యువత ఆయన స్ఫూర్తితోనే నడవాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాస్తే జగజ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం దానిని పార్లమెంట్లో కాపాడుకుంటూ వచ్చారన్నారు.ఆ రోజున ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న రాజ్యాంగాన్ని దళితుడైన బిఆర్ అంబేద్కర్ రాశాడన్నారు.దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చి తే,వాటిని 40 సంవత్సరాలపాటు పార్లమెంట్లో పోరాడి దళిత హక్కులు సాధించింది బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. అప్పట్లోనే కులాల అడ్డంకులతోనే బాబు జగ్జీవన్ రామ్ ప్రధానమంత్రి కాలేకపోయారని, ఇప్పటికీ కుల వివక్షలతో దళితులు సమస్యలు, అంటరాని తనం, ఎదుర్కొంటున్నారన్నారు.మీరంతా ఆ దిశగా పని చేయాలి.జగజ్జీవన్ రామ్ అంబేద్కర్ లను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అన్ని శాఖల మంత్రిగా జగ్జీవన్ రామ్ పనిచేసి,అన్నిట్లో దళితులకు అవకాశాలు కల్పించారని తెలిపారు. మొట్టమొదటిసారిగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైద రాబాదులో విగ్రహావిష్కరణ చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం లేక పోతే పెద్దపెద్ద దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, వాటికన్నా మెరుగ్గా భారత దేశ రాజ్యాం గాన్ని అంబే ద్కర్ వ్రాశారని పేర్కొన్నారు. అప్పట్లో మిగతా దేశాలు కంటే భారతదేశ రాజ్యాంగమే పెద్దదిగా ఉండేదన్నారు. మొట్టమొదటిసారిగా మహిళ లకు ఓటు హక్కు కల్పించింది భారత రాజ్యాంగమేనన్నారు. ఈ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గ పరిధిలోని నాయ కులు, దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: ఎంపీ తెన్నేటి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బాపట్ల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన క్రికెట్ పోటీల బహుమతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో క్రీడల కోసం రానున్న రోజుల్లో స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా క్రికెట్ అనే ఆట తన చిన్నప్పటి నుంచి ఇష్టమైన ఆటని తన విద్యార్థి దశ నుంచి క్రికెట్ ఆటపై ఎక్కువగా మొక్కు చూపే వాడని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలోని క్రీడాకారుల కోసం ఆరు నియోజకవర్గాల సంబంధించి లీగ్ మ్యాచ్లు ఏర్పాటుకు త్వరలోనే ప్రారంభిస్తాం అని తెలిపారు . బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ క్రికెట్ అసోసియేషన్ కు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆటవిడుపుగా క్రికెట్ మైదానంలో దిగి కొద్దిసేపు క్రికెట్ ఆటను ఆడారు.అనంతరం విన్నర్స్ కు రన్నర్స్ కు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుడు గంట అంజిబాబు అసోసియేషన్ అధ్యక్షులు రఘు సెక్రెటరీ రామ్మోహన్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో 25,000 లడ్డు కైవసం చేసుకున్న మనలి చైతన్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో వాడవాడల వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని 17వ వార్డులో వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో స్థానికులు11 అడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహం వద్ద కమిటీ సభ్యులు ప్రతిరోజు మహి ళలకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తొమ్మిది రోజులు పాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు ఆదివారం స్వామివారి లడ్డు వేలం నిర్వహించారు. ఈ వేలం పాట నందు మనలి చైతన్య అనే వ్యక్తి స్వామివారి లడ్డు 25 వేల రూపా యలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును తా ను దక్కించుకోవడం ఆనందంగా ఉందని అలా గే నిర్వాహకులు భక్తులకు అన్న సంతర్పణ కార్య క్రమం నిర్వహించడం సంతోషమని తెలి పారు. ఈ కార్యక్రమాన్ని వరసిద్ధి వినాయక భక్తి మండలి వారు ఎంతో ఏర్పాటు చేశారని వచ్చిన ప్రతి భక్తులు భక్త మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్య దీక్షకు వయసు అడ్డంకి కాదు: డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 29 వసంతాలు పూర్తి చేసుకొని 30 వ వసంతంలోనికి అడుగిడి, నూతన ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకి శుభాకాం క్షలు, అభినందనలు తెలుపుతూ సంగుపాలెంలో చంద్ర బాబు, శాసన సభ్యులు నరేంద్ర వర్మ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్న డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు.బాబు ఆలోచనలు వాటిని అమలు చేసే విధానంలో మీకు మీరే సాటి, మీకు మీరే పోటి, మీకు పోటి లేరు, పోటీకి ఎవ్వరు రారు. ఇలాంటి పాలనా దక్షత, ముందుచూపు, నిబద్ధత, కార్యదీక్షతో ఉన్న మీ నాయకత్వంలో మా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నాయకత్వంలో మేము పార్టిలో పని చేస్తున్నందుకు గర్వపడుతున్నాము అని తెలియజేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ తోడేటి నెహెమ్యా, బర్మా సుబ్బ య్య, చెరుకూరి సంపత, మాట్లాపూడి ప్రసన్న, బర్మా ఝాన్సీ, తోడేటి మరియమ్మ, అభిమానులు పాల్గొన్నారు.

# నాటి నందపురమే నేటి నందాయపాలెం: పి సి సాయిబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని నందాయపాలెం ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన గ్రామం అని బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి.సి. సాయిబాబు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు శకం ఒకటో శతాబ్దంలో అది పెద్ద బౌద్ధ స్థావరంగా విరాజిల్లింది. బుద్ధుడి సోదరుడు నందుడి పేరిట ఆనాడు వెలసిన నందపురమే నేటి నందా యపాలెం. భట్టిప్రోలు బౌద్ధ స్తూపం వద్ద కుబిరరాజు వేసిన శాసనంలో నందపురం ప్రస్తావన కనిపిస్తుంది. నందపురం వాసులు భట్టిప్రోలు బౌద్ధ స్తూపం నిర్మాణానికి విరాళాలు ఇచ్చినట్లుగా పేర్కొనబ డింది.1995లో నందాయ పాలెం వద్ద జరిగిన తవ్వకా లలో అనేక బౌద్ధ అవశేషాలు, శిలాఫలకాలు లభ్యమ య్యాయి. బుద్ధాం, ఎట్రవారి పాలెం గ్రామాల్లో కూడా అనేక బౌద్ధ ప్రతిమలు లభించాయని అని తెలి పారు. శాతవాహనుల కాలంలో కర్లపాలెం మ డలం లోని నందాయపాలెం గ్రామం పెద్ద బౌద్ధ కేంద్రంగా విరాజిల్లింది. బుద్ధాం, కర్లపాలెం, ఏట్రవా రిపాలెం, నందాయపాలెం గ్రామాలకు సమీపంగా 200 ఎకరా లలో పెద్ద దిబ్బ బౌద్ధ స్థావరంగా ఉండేది. ఇది బౌద్ధ ధర్మంలోని మహా యానానికి ఆయువుపట్టుగ ఉండేది. ఇక్కడ క్రీ.శ. 1వ శతాబ్దానికి చెందిన అనేక బౌద్ధ అవశేషాలు త్రవ్వకాలలో లభ్యమయ్యాయి. ఈ ప్రాంతంలోని వారికి తుంగమడుగు వాగు ప్రధాన జలవనరుగ ఉండే ది.భట్టిప్రోలు బౌద్ధ స్థూప నిర్మాణ సందర్భంలో కుబిరకరాజు వేయిం చిన భట్టిప్రోలు శాసనంలో నందపురం ప్రస్తావన కనిపిస్తుంది. బుద్ధుడి సోదరుడ్కెన నందుడి పేరిట వెలసినదే నందపురం. ఆ గ్రామానికి చెందిన పలు వురు స్థూప నిర్మాణానికి విరాళాలు ఇచ్చినట్లుగ పేర్కొన బడిరది. ఈ విధంగా నందపురం జాతీయ స్థాయిలో సుప్రసిద్ధ బౌద్ధ స్థావరంగా గుర్తించబడ్డాయి. నాడు నందపురంగా ఖ్యాతినొందిన నందాయపాలెం గ్రామం వద్ద 1995లో జరిగిన త్రవ్వకాలలో అనేక బౌద్ధ అవశేషాలు లభ్యమయ్యాయి. పల్నాటి సున్నపురాతి పలకపై ఉబ్బెత్తుగా చెక్కబడిన బుద్ధుడి జీవితం మరియు జాతక కథలకు సంబంధించిన శిల్పాలు బయట పడ్డాయి. ఈ శిల్పాలు అమరావతి శ్కెలికి ఇంచు మించు ప్రతిరూపాలు. బుద్ధాం దగ్గర కూడా బుద్ధుడి కాంశ్య విగ్రహం మరియు 44 సెం.మీ. ఎత్తున ఉన్న రెండు పద్మపాణి కంచు విగ్రహాలు బయల్పడ్డాయి. వెలనాటి ప్రభువు రెండవ చోడరాజు గురువయిన బుద్ధ పాదాచార్యుడి స్థావరం బుద్ధాం అయి ఉండ వచ్చని పండితుల అభిప్రాయం.ఏట్రవారి పాలెం గ్రామంలో లజ్జాగౌరి రాతి శిల్పం బయల్ప డిరది. భట్టిప్రోలు శాసనంలో ఉదహరించబడిన నంద పురం పంజాబ్‌లో ఉందని, మధ్యప్రదేశ్ లో ఉందని ఇంకా అనేకచోట్ల ఉందని పురాతత్వ నిపుణులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. నందాయపాలెం గ్రామ నేలను, రాళ్ళను, అక్కడ లభ్యమయిన అవశేషాలు, నాణేలను, పాత్రలను, వస్తువులను అధ్యయనం చేసి నేటి నందాయపాలెం నాటి నందపురం అని చరిత్ర కారులు, పురాత త్వశాస్త్రజ్ఞులు నిర్ధారించారు. ఈ విధంగా నిర్ధారించిన వారిలో పురావస్తుశాఖ విశ్రాంత డ్కెరె క్టర్ ఎన్.ఆర్.వి. ప్రసాద్ ముఖ్యులు. నందా యపా లెం గ్రామం భట్టిప్రోలు బౌద్ధస్థూపానికి దగ్గరలో ఉండటం కూడ వారు అలా నిర్ధారించడానికి ముఖ్య మైన కారణం. కర్లపాలెం మండలంలోని యాజలి గ్రా మం ఆచార్య నాగార్జునుడి జన్మస్థలం అనే వాదనవల్ల కూడా ఈ వాదనకు పూర్తిగా బలం చేకూరుతుందన్నారు.

## ప్రజలకు ఉపయోగకరంగా బస్సులు నడపాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజలకు ఉపయోగపడే విధంగా బస్సులు నడపాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి ఆర్టీసి డిపోలో ప్రభుత్వం మంజూరు చేసిన 11 నూతన బస్సులను ఎమ్మెల్యే ఆదివారం పూజలు చేసి ప్రారంభించారు. ఆర్టీసీ డిపో నుండి కొత్తూరు వరకు బస్సు నడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం కనిగిరి డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ప్రైవేటు బస్సులలో వెళ్లకుండా ఆర్టీసి బస్సులలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



## అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు విరాళం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల మండలం, గంగంపల్లె గ్రామానికి చెందిన మీనిగే రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.10వేలు నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జం వెంకటరామిరెడ్డి, రవీంద్రా రెడ్డి, అనప వీరశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఇన్చార్జి వల్లూరి జయ ప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి రవిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు అసెంబ్లీ ఏస్‌సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంఛార్జి వల్లూరి జయ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు జిల్లా సభ్యత్వం నాలుగు లక్షల సభ్యత్వాలు గడువులోగా నమోదుకు జిల్లాలో వివిధ హోదాలలో ఉన్న ప్రతి నాయకుడు కృషి చేయాలని కోరడం జరిగింది.

## వరద బాధితులకు ఓమ్మివరం టిడిపి నాయకుల చేయూత



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్‌ని ఆదివారం ఒంగోలులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు సహాయంగా నాగులుప్పలపాడు మండలం, ఓమ్మేవరం గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో 52116 రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తమవంతుగా సాయం అందించిన బొమ్మెవరం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.





# రాష్ట్ర ఖోఖో బాల బాలికల జట్టు ఎంపిక

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో సత్తా చాటాలి : మాజీ ఎమ్మెల్యే గరటయ్య

పంగులూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ విభాగం బాల బాలికల రాష్ట్ర జట్టు ఎంపిక స్థానిక ఎంఎస్ఆర్ అండ్ బిఎన్ఎం కళాశాలలో నిర్వహించినట్లు రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తెలిపారు. మండల కేంద్రం పంగులూరులోని ఎంఎస్ఆర్ అండ్ బి.ఎన్.ఎం కళాశాల ప్రాంగణంలో 13 జిల్లాల నుండి వందమంది బాలురు 70 మంది బాలికలు ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి 30 మంది కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నారు. ఈ ఖో ఖో కోచింగ్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ ఖో ఖో క్రీడ ద్వారా ఈ ప్రాంగణంలో వందలాదిమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందారని అన్నారు. పిడి సీతారామిరెడ్డి కృషి గ్రామస్తుల సహకారంతో ఎన్నో రాష్ట్రీయ జాతీయ ఖో ఖో పోటీలను ఇదే ప్రాంగణంలో దిగ్విజయంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులంతా పోరాట స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు కే కొండయ్య , పెంట్యాల గంగాధర్ రావు, మండల సౌజన్య, భవనం రమాదేవి, జాగర్లమూడి సుబ్బారావు (జే కే సి) భోజన వసతిని కల్పించారు. మండల పరిషద్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాస రెడ్డి గారు, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు , తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావూరి రమేష్ , జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్రా భాస్కర్ రావు, పంగులూరు మండల నాయకులు జాగర్లమూడి వెంకట సుబ్బారావు, కొరిశపాడు మండల నాయకులు సాదినేని మస్తాన్ రావు గారు, రాష్ట్ర కో కో అసోసియేషన్ రిఫిరి బోర్డు కన్వీనర్ కెవిఎస్ ప్రసాద్ , రాష్ట్ర ఖో ఖో ప్రిఫరీ బోర్డు కన్వీనర్ కృష్ణ, ఖలీల్ అహ్మద్ (కర్నూలు), మల్లేశ్వరరావు (విజయనగరం), హస్తన్నార్ (నెల్లూరు), శ్రీనివాసరావు( గుంటూరు), జిల్లా కార్యదర్శి బి కాశీ విశ్వనాథరెడ్డి, సీనియర్ కోచ్ ఎన్ ఆవులయ్య, ప్రకాశం జిల్లా కోచ్ డిఎల్ రెడ్డి, బాపట్ల జిల్లా కోచ్ కే పౌల్, రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం పలువురు ప్రముఖులు భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, యం.మోహనరాజు (సుబ్బారావు) పలువురు భక్తులు పాల్గొని ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీ నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నర్రానారాయణరెడ్డి సూచనలతో దేవస్థానం అర్చకులు ప్రముఖులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆదివారం సెలవుదినం కావడం కొంతమేర జలపాతం వద్ద నీరు వస్తుండటంతో భారీ సంఖ్యలో భక్తులు పర్యాటకులు భైరవకోన సందర్శించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహాల పూజలో వెంగయ్య, టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి మిట్టపాలెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల వద్ద ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గణేష్ ఉత్సవకమిటీ ప్రతినిధులు నాయకులను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవ విగ్రహకమిటీ వారు నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, బత్తుల వెంకటాద్రి, ఆయా గ్రామాల టిడిపి కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## శారదా హాస్పటల్‌ను ప్రారంభించిన మంత్రి స్వామి

కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండేపిలో అధునాతన పరికరాలతో నూతనంగా వైద్యశాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందకర విషయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం కొండేపిలోని మద్దలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శారద హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండేపి పరిసర ప్రాంత ప్రజలు ఏవైనా ఆరోగ్యపరమైనటువంటి ఇబ్బందులు కలిగినప్పుడు ఒంగోలుకు వెళ్లాలంటే కొంత సమయం పట్టడం వలన ఈ మార్గమధ్యంలో అనేక సమస్యలు తలతడం వలన మధ్యలో ప్రాణాలు కోల్పోయేటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంచి ఆలోచనతో డాక్టర్ వెంకటేశ్వరరావు కొండేపిలో వైద్యశాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కనిగిరి వైద్యశాల అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్రకు రూ.50 వేలు విరాళం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి పామూరు పట్టణానికి చెందిన పబ్బత్తి వెంకట సుబ్బయ్య రూ.50 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఆదివారం అందజేశారు. పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించే ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళాలు అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దాత పబ్బత్తి వెంకట సుబ్బయ్యను ఆయన అభినందించారు.




## రైతులకు ఉచిత ఔషధ మొక్కల పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: స్వయం జ్యోతి మహిళా మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఔషధమొక్కల బోర్డు సహకారంతో బొమ్మనంపాడు మరియు చెరు కొమ్ముపాలెం గ్రామాల్లో ఉన్న 200 మంది రైతులకు ఉచితంగా ఎర్రచందనం,రణపాల, ఉసిరి, తమలపాకు, ఇన్సులిన్ ప్లాంట్, నల్లేరు, నిమ్మగడ్డి, వంటి మొక్కలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం స్వయంజ్యోతి మహిళా మండలి సమన్వయకర్త బి. కీర్తన ఔషధ మొక్కల ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కిరణ్ చంద్, శర్మ, ఔషధ మొక్కల గిట్టుబాటు ధర, వివిధ రాష్ట్రాల్లో ఔషధ పంటలకు ఉన్నటువంటి డిమాండ్ మరియు ఇతర దేశాల్లో ఔషధ మొక్కలకు ఉన్నటువంటి డిమాండ్ ను వివిధ కంపెనీ ల అడ్రస్సులతో సహా రైతులకు తెలియపరిచారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో టీడీపీ నాయకులు రావిక్రింది నరసింహారావు మనవరాలు బారసాల కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, వెచ్చ హరిగోపాల్, ఎస్కే మాబు, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, సంటి గాలి తాతిరెడ్డి, దేసు నాగేంద్రబాబు, కర్రేపుల రాజేంద్ర, కొప్పుల సుబ్బారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సైడు కాలువల్లో పూడిక పనులు పరిశీలన

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని సైడు కాలువల్లో ప్రతి నిత్యం పూడిక తీస్తూ మురుగు నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ అబ్దుల్ గఫార్ తెలిపారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని తీగలగొంది పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కాలువల్లో పేరుకుపోయిన పూడును తీసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లోని కాలువల్లో ఈ పనులు చేపట్టి ఎక్కడ డ్రైనేజీ నీరు కానీ, వర్షపు నీరు కానీ నిలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ చెన్న కేశవలు, శానిటరీ సెక్రటరీ రాజశేఖర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గణనాధుల నిమజ్జనోత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాలకు గత తొమ్మిది రోజులుగా వివిధ రకాల పూజలుచేసి విజయవంతంగా నిర్వహించిన గణేష్ నవరాత్రుల పూజలు చేసి తొమ్మిదవరోజు ఆదివారం గణనాథులకు నిమ్మజ్జనోత్సవాలు అత్యంత వైభవంగా కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని మెయిన్ రోడ్డు రాములవారి దేవస్థానం, సందుగడ్డ (పులిగడ్డ) మహాలక్ష్మమ్మ దేవస్థానం, శివాలయం బజార్, హైస్కూలు రహదారి, ఏనిగడ్డ, కాలనీ ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలకు అదేవిధంగా మండలంలోని మిట్టపాలెం, రెడ్డిగారికొత్తపల్లె గ్రామాల్లోని గణేష్ విగ్రహాలకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పూలమాలలు పచ్చని తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ల మీద గణేష్ విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు చేసి విగ్రహంవద్ద ఉన్న లడ్డు, కలశంలకు వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పట్టణంలోని సందుగడ్డ గణేష్ విగ్రహం వద్ద లడ్డు పాటను కసీదు నారాయణ, కళంపాటను ఇండ్ల శ్రీనివాసులు, రాములవారి దేవస్థానం విగ్రహం వద్ద లడ్డు పాటను తోటనారాయణ, కళశం పాటను మన్నేపల్లి చిరంజీవి, ఎనిగడ్డ విగ్రహం వద్ద లడ్డు పాటను బొబ్బూరి రమేష్, మహాలక్ష్మమ్మ దేవస్థానం వద్ద లడ్డు పాటను బైనపు కిరణ్ కళశం పాటను సంగిశెట్టి శ్రీనివాస్, శివాలయం బజార్ విగ్రహం లడ్డు పాటను కొల్లురమణయ్య దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాటదారులను ఆయావిగ్రహాల ఉత్సవకమిటీ ప్రతినిధులు సన్మానించి అభినందలు తెలిపారు. యువకులు మహిళలు ఆనందంగా కేరింతలు కొడుతూ ఉత్సాహంగా రంగులు గులాములు చల్లుకుంటూ సందడిగా కోలాహలంగా గణనాధులు నిమ్మజ్జనానికి బయలుదేరి వెళ్లారు. గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్ అధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా నిమ్మజ్జనానికి వెళ్లేలా ఏర్పాట్లుచేశారు.గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఆదివారం సిఎస్ పురం భక్త జనసందడితో కళకళలాడింది.

## సంప్రదాయంగా గణేష్ విగ్రహానికి మహిళల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని హైస్కూలు రహదారి నందు ఏర్పాటుచేసిన గణపతికి మహిళలు ప్రత్యేక దుస్తులు ధరించి సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ అభిషేకం పూజలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి అనంతరం జరిగిన మహాఅన్నదాన కార్యక్రమంలో మహిళలు పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకే రకమైన దుస్తులు ధరించి పూజల్లో పాల్గొనడంపై పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# నిమజ్జనానికి తరలిన గణనాధులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండగ పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో పురవీధుల్లో ఏర్పాటు చేసిన గణనాధ విగ్రహాలు 9రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించి 9వ రోజైన ఆదివారం పలుగ్రామాల్లోని గణనాధ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం కనపర్తి,పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతాలకు తరలించి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఉప్పుగుండూరులోని ఉత్తరం బజారులో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం బాణాసంచాలతో యువత కేరింతలతో గ్రామోత్సవం నిర్వహించారు. అక్కడ వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును వేలం పాటలో సామినేని కృష్ణ రూ.60 వేలకు పాడి దక్కించుకున్నారు. అదేవిదంగా దత్తసాయి కోల్డ్ స్టోరేజ వద్ద, పురుషోత్తమ కాలనీ, వివిధ ప్రాంతాల్లోని చిన్నారులు ఏర్పాటు చేసిన గణనాధ విగ్రహాలు మొత్తం 7విగ్రహాలు అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించి చిన్నగంజాం మండలం పెద్దగంజాం సముద్రతీర ప్రాంతానికి తరలించి నిమజ్జనం చేశారు.

## అద్దంకి లో ఘనంగా ఇంజనీర్స్ డే



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా జరిపారు. ఈసందర్భంగా టెక్నికల్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ ) వి బాలకోటేశ్వరరావు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య కేక్ కట్ చేసి, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు.పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ ఇంజనీర్లు ప్రాజెక్టులు నిర్మించక పోతే మనకు ఆహారం కూడ కొరత ఏర్పడే దని పేర్కొన్నారు.చుండూరి మురళీ సుధాకరరావు మాట్లాడుతూ ఇంజనీర్స్ డే రోజు బాలకోటేశ్వరరావుని సత్కరించడం సముచితమని, ఎల్లపుడు చిరునవ్వు తో సేవలందిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ బాలకోటేశ్వరరావుని, పూలమాల జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ, తాను విద్యుత్ సంస్థలో ఇంజనీర్ గా పని చేస్తున్నానని, గతంలో మానవుడికి, రోటీ, కపడా, మకాన్ అనే మూడు తప్పని అవసరాలైతే ఈరోజు మానవుడికి విద్యుత్ కూడా నాలుగో నిత్యావసరమైనదని పేర్కొన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా, తనను సత్కరించిన రొటేరియన్లకు బాలకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మాలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## భగవాన్ విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయండి

పంగులూరు, మేజర్‌న్యూస్: శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు మండల కేంద్రమైన పంగులూరులో ఈనెల 17వ తారీకు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘాల సమైక్య నాయకులు తెలిపారు. పంగులూరులోని పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచన, విశ్వకర్మ కలశ పూజ, పతాకావిష్కరణ, గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని యజ్ఞం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘీయులంతా పాల్గొని జయప్రదం చేయాలని మండల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘాల సమైక్య నాయకులు తెలిపారు.



## జార్జి కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల విశ్వేశ్వరయ్య భవన్ ప్రాంగణంలో గల విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకుంటూ ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల టెక్నికల్ అడ్వైసర్ మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, అడ్వైసర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ కార్యదర్శి ఆదిమూలపు విశాల్ విద్యార్థినీ విద్యార్థులకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు కలిసిన శ్రీను

పొదిలి,మేజర్ న్యూస్ : రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లను పొదిలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పేరు శ్రీనివాసులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాధ్ ఆదేశాలు మేరకు కలవడం జరిగిందని పేరు శ్రీనివాసులు తెలిపారు



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

### 7గురిపై కేసు నమోదు చేసిన సీఐ సురేష్

గిద్దలూరు, మేజర్ న్యూస్ గిద్దలూరు మండలం గుమ్మలపల్లె గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకొని వారి వద్దనుండి 3750 అమౌంట్ స్వాధీనపరుచుకొని గిద్దలూరు సీఐ సురేష్ వారి బృందం కేసు నమోదు చేశారు.

## మండల ప్రజలకు మిలాదినబీ శుభాకాంక్షలు

### టిడిపి యువనేతలు

### షేక్ బడేనాయబ్ రసూల్, ఆర్.కె.వలి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహమ్మద్ ప్రవక్త జన్మ దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే మిలా దినబి పండుగ సంద ర్భంగా మండల ప్రజలకు ముస్లిం మైనారిటీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలువు తున్నట్లు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి యువ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర), ఆర్.కె.వలి అన్నారు. ఈసందర్భంగా నాయబ్ రసూల్,వలి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ నబీ పండుగను ముస్లింసోదరులు పవిత్రంగా జరుపుకుంటారని అల్లాహ్ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మిలాద్ నబీ శుభాకాంక్షలు తెలువుతున్నట్లు యువనేతలు షేక్ బడేనాయబ్ రసూల్, ఆర్.కె.వలి అన్నారు.



## పంగులూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి జర్నలిస్టులకు వారధిగా ఉండి వారి సంక్షేమం కోసం పని చేస్తానని పంగులూరు మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు తెలగ తోటి రాధాకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని రేణింగవరం అతిథి గృహంలో వివిధ పత్రికలు, మీడియాలో పనిచేసే జర్నలిస్టులంతా సమావేశం నిర్వహించారు. మాజీ అధ్యక్షులు జి చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టులంతా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంగులూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా చెన్నుపాటి మధుసూదనరావు, నూతన అధ్యక్షులుగా తెలగ తోటి రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా మేడూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా భవనం సిద్ధారెడ్డి, కోశాధికారిగా మేడూరి శ్రీహర్ష ను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కార్యవర్గం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఏలియా, చంద్రయ్య, మోహన్ కృష్ణ, సుధాకర్, వలి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాధుడు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల గణేష్ నవరాత్రుల్లో భాగంగా కోట యూత్, ముది రాజ్ యూత్, నాయుడిపల్లి యూత్, సాయి బాబా మందిరం వారు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు నవరాత్రులు పూజలు అందుకున్న గణనాధుడు వస్తా వెళ్ళొస్తా అంటూ గంగమ్మ ఒడికి చేరారు. కోట యూత్ గణేష్ వద్దకు మార్కాపురం ఎమ్మెల్యే కుమారుడు కందుల విగ్నేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కోట యూత్ కందుల విగ్నేష్ రెడ్డిని సాలువాతో సత్కరించారు. గ్రామంలో గణనాధుడు శోభయాత్ర జయ జయ ధ్వానాల మధ్య అట్ట హసంగా జరిగింది. ఆధ్యాత్మికత ఒకవైపు మరోవైపు జోష్ ఫుల్ ఏంటరటైన్ మెంట్ ఒకవైపుతో బొజ్జ గణపయ్య శోభయాత్ర జరిగింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ టి.రాజ్ కుమార్ పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## అద్దంకి శివసాయినగర్‌లో వరుస దొంగతనాలు



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలో దొంగలు రెచ్చిపోయారు. పట్టణ పరిధిలోని శివసాయి నగర్ లో ఆరు ఇళ్లలోకి చొరబడ్డారు. ఆ సమయంలో ఇంటియజమానులు లోపల ఉండగా అందుబాటులో ఉన్న వాటిని ఎత్తుకుపోయారు. మొత్తం ఆరు గృహాల్లోకి చొరబడిన దొంగలు ఒక్క ఇంటి హాలులో దాచుకున్న రూ.10 వేల నగదును తీసుకెళ్లారు. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన ఆదివారం వేకువ జామున వెలుగు చూసింది. ఇందులో మాగులూరి గోపాలకృష్ణ, ఎం.ఏ. రత్తయ్య, అంకమ్మరావు,ఎ.ఎస్.ఎం.రెడ్డి, ఎన్.సుబ్బయ్య, ఎంఎస్. రామయ్య గృహాలు ఉన్నాయి. ఇంటి నిర్మాణాలకు ఉపయోగించే కర్రల తడెక ఉపయోగించి ఇళ్లలోకి ప్రవేశించిన దొంగలు కర్రతో కిటికి తలుపు, అనంతరం ఇంటి తలుపులు తెరిచి ప్రవేశించారు. పడకగదిలో యజమానులు నిద్రిస్తున్న నేపథ్యంలో మరో గదిలో అందుబాటులోని వస్తువుల్ని అపహరించారు. కొందరు ఇళ్లల్లోకి ప్రవేశించడానికి వీలుకాక వెను తిరిగి వెళ్లిన ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి. చివరిగా ఒక ఇంటి డాబా పైకి వెళ్లి తాము వెంట తెచ్చుకున్న బిర్యానీ తిని వెళ్లిన దాఖలాలు కనిపిస్తున్నాయి. సంఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించి వెళ్లారు. మొత్తం మీద రూ. 10 వేలు మాత్రమే అపహరణకు గురైనట్లు నిర్ధారించుకున్నారు.

## సీతారాం ఏచూరికి ప్రజాసంఘాల నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆలిండియా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ప్రజా సంఘాలు నివాళులర్పించారు. ఆదివారం రామలింగాపురంలో సీతారాం ఏచూరి సంతాప సభ కె ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగినది. ముందుగా సీతారాం ఏచూరి గారికి మండల పాఠశాల ఆయాల యూనియన్ మండల అధ్యక్షురాలు బొప్పరాజు నాగమ్మ పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభకు మండల సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ఆయన ఉద్యమ బాటలో అందరూ నడవాలని, సమ సమాజ స్థాపన కొరకు అందరూ ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల్లో పనిచేస్తున్న కార్మికులు ఆశా వర్కర్స్ యూనియన్ కాకర్ల ధనలక్ష్మి, అంగనవాడి వర్కర్స్ యూనియన్ రాయల రమాదేవి, జిఎం పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఖండే బాలకృష్ణ, భవన నిర్మాణ కార్మికుల సంఘం యూనియన్ జుట్టుకే సురేష్, వెలుగు యానిమేటర్స్ యూనియన్ కాకర్ల నాగేశ్వరి, పాఠశాల ఆయాల యూనియన్ కొటికల వరలక్ష్మి, అన్నపూర్ణ, మరియమ్మ భోగం చెన్నమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం సిగినం తిరుపతయ్య, కొండపోగు భాగ్యము, రాయల మోహన వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## 107 మందికి ఉచిత వైద్య పరీక్షలు



పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలి ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 107మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ ఈసీజీ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.డాక్టర్ పోలూరి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల కన్వీనర్ కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, బీవీ రెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు ఖుద్దూస్, మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె జిలాని భాష, 223 బూత్ కన్వీనర్ రమేష్, ముల్లా రబ్బాని, వీరిశెట్టి సురేష్, యాసిన్, చంద్రశేఖర్, అబ్బాస్, గిద్దలూరు శ్రీకాంత్ మరియు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలలో మరెన్నో నిర్వహించాలని టిడిపి భాస్కర కోరారు, వారి సేవను అభినందించారు. ప్రజలకు సేవలు చేస్తున్న ఎయిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బి. రామలింగేశ్వర రావు, అసోసియేట్ మార్కెటింగ్ మేనేజర్ ముద్దురు కోటి మరియు వారి సిబ్బందిని అభినందించారు.



## చిన్నారి నామకరణలో ఎమ్మెల్యే బిఎన్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకుడు వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి కుమార్తె నామకరణ కార్యక్రమం ఆదివారం చదలవాడ శివాలయంలో నిర్వహించారు. నామకరణ కార్యక్రమంలో సంతనూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని చిన్నారిని దీవించారు. అనంతరం చిన్నారికి పుజారులు దీక్షా చౌదరిగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్, మండవ మురళి కృష్ణ, మాజీ పొగాకు ఉత్పత్తి దారుల సమైఖ్య అధ్యక్ష్యుడు మారెళ్ళ వెంకట శేషయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ యక్కల తులసిరావు, మద్దినేని హరిబాబు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, దివి పున్నారావు, గూడూరి ఝాన్సీ ఉప్పుటూరి, హరినాథ్, బ్రహ్మారాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు. మొదటగా విశ్వశ్వరయ్య విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. కళాశాల చైర్మన్ వెన్న హనుమా రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతదేశ పితామహుడుగా పరిగణించబడే ప్రఖ్యాత ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఇంజినీర్స్ డే జరుపుకుంటాము అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ దేశానికి రాబోయే రోజుల్లో వ్యవసాయం, పరిశ్రమలే అవసరమని గుర్తించి వాటిని వృద్ధిలోకి తీసుకురావడం కోసం తీవ్రంగా శ్రమించిన వ్యక్తి విశ్వశ్వరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కిట్స్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆది వారం ప్రముఖ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సెలబ్రేషన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య పాల్గొని ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నదులకు ఆనకట్టలు నిర్మించి దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన ఘనత సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకే దక్కుతుందన్నారు. సమయ పాలన, నిబద్ధత, అంకితభావానికి మారు పేరైన మోక్షగుండం విశ్వేశ్వ రయ్య నేటి యువతకు ఓ ప్రేరణ అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనా యకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాము డు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్వి ఎస్ఎన్ అంజనీ కుమార్,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 36వ డివిజన్‌లోని అయ్యప్పస్వామి దేవస్థానం దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా దామచర్లకు విగ్రహ కమిటీ ఘన స్వాగతం పలికారు.

## ఇంజనీర్ కోటేశ్వరరావుకు ఘన సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సందర్భంగా పట్టణంలోని ప్రముఖ ఇంజనీర్ కంబోతు కోటేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, క్లబ్ పూర్వ అధ్యక్షులు తమన ఆంజనేయులు, తాత అశోక్ కుమార్, క్లబ్ అధ్యక్షులు ఈదర వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గ్రంధి పార్ధసారథి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పోలీసు 'మీకోసం' తాత్కాలికంగా రద్దు : జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం మిలాద్ ఉన్ నబీ పండుగ అయినందున (పబ్లిక్ హాలిడే) సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) మీకోసం కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఫిర్యాదారులు ఈ విషయాన్ని గుర్తించి దూర ప్రాంతాల నుంచి ఎవరు రావద్దని ఎస్పీ తెలియజేశారు.

# జూనియర్ ఛాంబర్ సేవ, శిక్షణా కార్యక్రమాలు అభినందనీయం

### ఘనంగా ముగిసిన జూనియర్ చాంబర్ వారోత్సవాలు
### అవార్డు గ్రహీతల సన్మానంలో మంత్రి డా. డోల బాలవీరాంజనేయస్వామి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జూనియర్ ఛాంబర్ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు గ్రేట్ డే సెలబ్రేషన్స్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జూనియర్ ఛాంబర్ వారోత్సవాలు ఘనంగా జరపటం హర్షించదగ్గ విషయం అలాగే జాతీయస్థాయి వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేయటం శ్లాగించదగ్గ విషయం అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తున్న జూనియర్ ఛాంబర్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే విధంగా ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా పలు శిక్షణా కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా నిర్వహించాలని సేవా కార్యక్రమాలు ఇంకా పెంచాలని వారికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ వారం రోజులపాటు దాదాపు 5వేల విద్య మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి వివిధ రకాల, విభిన్న రకాల ఆటల పోటీలు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు 150 బహుమతులు ప్రధానం చేశారు. ముఖ్య అతిథులుగా జాతీయ పూర్వ అధ్యక్షులు ప్రస్తుత జాతీయ శిక్షకులు సెనెటర్ డాక్టర్ టి రవి, రెడ్ క్రాస్‌చైర్మన్ పి.ప్రకాష్‌బాబు, జాతీయ పూర్వాధ్యక్షులు శేఖర్ బాబు జూనియర్ ఛాంబర్ సీనియర్ మెంబర్స్ క్లబ్ చైర్మన్ నందకుమార్ శ్రీహర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ డి.రమణారెడ్డి ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు జూనియర్ ఛాంబర్ నాయకులు బొమ్మల శ్రీనివాస్, వి.వి.రమణా, కసిబిసి నాగేశ్వరరావు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డులను మంత్రి చేతుల మీదుగా ఇచ్చారు అందులో మొదటగా కమలపత్ర అవార్డు హర్షిని విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులుకి అనంతరం అవుట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ అవార్డు చిన్న వయసులో కలెక్టర్‌గా ఎంపికైన అనంతపురం ట్రైనింగ్ కలెక్టర్ బి.వినూత్న 24 సంవత్సరాల వయసు లోనే జడ్జిగా కొనసాగుతున్న చివుకుల భరత్ కమల్ అను ఇరువురికి ఇవ్వడం జరిగింది. తదుపరి టోబీప్ అవార్డు ఎయిమ్స్ వైద్యసంస్థల చైర్మన్ బొమ్మల రామలింగేశ్వర రావుకి ఇవ్వటం జరిగింది. 13 సంవత్సరాల వయసులో యోగాని డాన్స్‌ని కలిపి అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న జాతీయస్థాయి యోగా ఛాంపి యన్ చిన్నారి వల్లెపు ధనుశ్రీకి సూపర్ కిడ్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈమొత్తం కార్యక్రమం జూనియర్ ఛాంబర్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి అయినా కే.వరుణ్‌కుమార్ బిజ శ్రీకాంత్ నరేంద్ర అధ్యక్షతన జూనియర్ ఛాంబర్ వారోత్సవాల చైర్మన్ శబరిపి నాయర్, కార్యదర్శి సాత్విక్ రాజ్ కో చైర్మన్స్ కె.శివకోటిరెడ్డి గంధవళ్ళ బాలకృష్ణ సారధ్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పలువురు పూర్వాధ్యక్షులు ప్రస్తుత సభ్యులు జాతీయ నాయకులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు :ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లీం సమాజానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలను తెలియజేశారు.

మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజునే మిలాద్ ఉన్ నబీ. ఆయన మక్కాలో జన్మించాడని మహమ్మదీయుల విశ్వాసం. కనుకనే ఆయన తన దేహం విడిచిన తరువాత కుటుంబీకులు మక్కాను ప్రార్ధన స్థలంగా మార్చారు. సర్వ మానవ శ్రేయస్సును కాంక్షిస్తూ, చిట్ట చివరి ప్రవక్తగా మహమ్మద్‌ను అల్లా ఎంచుకున్నాడని ఖురాన్‌లో చెప్పబడింది. అల్లా మహిమతో దైవ వాణి రూపంలో తాను విన్న బోధనలను సర్వమానవాళికి మహమ్మద్ తెలియజేసేవారు. మానవులంతా ఒక్కటేనని శాంతి, దానం, సహజీవనం, దైవ భీతితో మెలగాలని ఆయన



భోదించారు. ఎల్లప్పుడు మహమ్మద్ ప్రవక్త బోధనలను పాటించుచూ, ఈ రోజు మిలాడి నబి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ జిల్లా మహమ్మదీయు లకు ప్రజలకు మిలాడి నబి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హోరెత్తుతున్న గణనాధుని ఉత్సవాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకొని ఆయా గ్రామాలలో భక్తులు ఏర్పాటు చేసుకున్న గణనాధుని మండపాల వద్ద ఉత్సవాలు హెూరెత్తుచున్నాయి. కులాలకు అతీతంగా, పేద, ధనిక అనే భేదం లేకుండా సమాజంలోని వివిధ సామాజిక వర్గాల వారు గణనాధుని మండపాలు ఏర్పాటు చేసుకుని తమకు ఇష్టదైవమైన గణనాధునికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు. కొన్ని గణనాధుని మండపాలు వద్ద మండపాలను విద్యుద్దీకరణతో ఆహ్లాదకరంగా అలంకరించి గ్రామస్తులను ఆకర్షించే విధంగా మండపాల కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. కొన్ని గణనాధుని ప్రధాన మండపాలు వద్ద గ్రామస్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టంగుటూరులో పురం సెంటర్‌లోని గ్రామ ఆర్య వైశ్య కమిటీ వారిచే ఏర్పాటుచేసిన గణపతి ఉత్సవాలు గ్రామ ప్రజలను విశేషంగా కొట్టుకున్నాయి. చెల్లెమ్మ తోటలో ఏర్పాటుచేసిన గణనాధిని మండపం వద్ద నుండి మసీదు సెంటర్ వరకు రోడ్డుకి ఇరువైపులా విద్యుద్దీకరణతో కన్నుల పండుగ అలంకరించినవి కాకుండా దేవతా మూర్తుల విగ్రహాలు ఉట్టిపడేలాగా విద్యుద్దీకరణతో తీర్చిదిద్దారు. టంగుటూరులో వాణినగర్, శ్రీనివాస్‌నగర్, అంబేద్కర్‌నగర్, పాలకూరపాడురోడ్డు, శివాలయం బజార్ ప్రాంతాలతో పాటు పలు ప్రాంతాలలో గణనాథుని ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

మండలంలోని అన్ని గ్రామాలలో ఈ సంవత్సరం భారీ స్థాయిలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి ప్రజలు భక్తిశ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. గత ఐదు రోజులుగా టంగుటూరు మండలం ప్రాంతంతో పాటు, కొండేపి, జరుగుమల్లి ప్రాంతాల గణనాధుని తీసుకుని టంగుటూరు మీదుగా పాకల వెళ్లి సముద్రంలో నిమజ్జనం చేయటం జరుగుతుంది.

# గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన పోలీసు గణనాథుడు, 9రోజులు పూజలందుకున్న అనంతరం ఆదివారం ఎస్పీ కొబ్బరి కాయ కొట్టి నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు. ఈ ఉత్సవంలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని, జై భోలో గణేష్ మహరాజ్‌కి జై, గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో ఊరేగింపుగా కొత్తపట్నం బీచ్‌కి వినాయకుడిని తీసుకువెళ్ళారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా గణేష్ శోభయాత్రల నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటుచేశామని, విగ్రహాల వెళ్లే ఊరేగింపులను పోలీసులు పర్యవేక్షిస్తున్నారని, ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాట్లు చేశామని, గణేశ్ మండపాల నిర్వాహకులు ఊరేగింపులో పోలీసు వారికి సహకారం అందించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణరెడ్డి, సీతారామరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.